క్లుప్తంగా

పండగ రోజుల్లో పోర్టు వాహనాలు ఆపాలి

టెక్కలి: పండగ రోజుల్లో ప్రజల రద్దీ దృష్ట్యా పోర్టుకు రాళ్లు తరలిస్తున్న వాహనాలను ఆపాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం టెక్కలిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగ రోజుల్లో లారీల వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా పోర్టు వాహనాలు ఆపాలన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వాసుదేవునికి విశేష పూజలు



గోదాదేవి, రంగనాథులకు పాయసం నివేదన

మందస: ధనుర్మాసం సందర్భంగా వాసుదేవుని సన్నిధిలో ఆధ్యాత్మికత కొనసాగుతోంది. ధనుర్మాస పూజలకు ముగింపు సమీపిస్తుండటంతో భక్తుల తాకిడి ఆలయానికి పెరిగింది. స్వామివారికి శుక్రవారం తిరుప్పావై వ్రతంలో 27వ పాశుర విన్నపం గావించారు. వాసుదేవుడు, రాజ్యలక్ష్మి, గోదాదేవిలకు 108 వెండిపాత్రలలో పాయసాన్ని నివేదించారు. అనంతరం నక్షత్రహారతి అందించారు. పూజలు అనంతరం తీర్థ, ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

గ్రామీణ ఆస్పత్రుల బలోపేతానికి రెడ్డీస్ కృషి



ఆస్పత్రి వద్ద వైద్యులు, రెడ్డీస్ ప్రతినిధులు

కవిటి: గ్రామీణ ప్రాంత ఆస్పత్రుల్లో సౌకర్యాల అభివృద్ధికి రెడ్డీస్ లేబొరేటరీస్ విశేష కృషి చేయడం అభినందనీయమని అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ అనూరాధ అన్నారు. బొరివంక పీహెచ్‌సీకి రెడ్డీస్ సంస్థ అందించిన ప్రసూతి పరికరాలు, లేబొరేటరీ కిట్లను సంస్థ న్యూట్రిషన్ హెడ్ సత్తి శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, రెడ్డీస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి ఔదార్యం



వాటర్ ప్యూరిఫయర్‌ను అందిస్తున్న దాతలు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసనగర్ సచివాలయానికి చెందిన సచివాలయ ఉద్యోగిని కొర్రాయి రవళి శుక్రవారం కోసంగిపురం కూడలి వద్ద ఉన్న అనాథ శరణాలయానికి రూ.15వేలు విలువైన వాటర్ ప్యూరిఫయర్ వితరణగా అందించారు. సంక్రాంతి సందర్భంగా తనవంతు సాయం దీనిని అందించినట్లు తెలిపారు.

క్విజ్ పోటీల విజేత ముత్యాలపేట



బహుమతులు అందిస్తున్న ఎంఈఓ అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని సన్యాసిపుట్టుగలో శుక్రవారం నిర్వహించిన ఇచ్ఛాపురం నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీల్లో కవిటి మండలం ముత్యాలపేట పాఠశాల విజేతగా.. కవిటి ప్రాథమిక పాఠశాల, జాడుపూడి కేజీబీవీ పాఠశాల జట్లు తర్వాత స్థానాల్లో నిలిచాయి. విజేతలకు ఎంఈఓ కురమాన అప్పారావు, విశ్రాంత ఉపాధ్యాయులు బాగ మోహనరావు, బాగ జయపతి, మాసుపత్రి చంద్రశేఖర్‌లు బహుమతులు అందజేశారు.

వైఎస్సార్ బీమా అందజేత



రాజేశ్వరికి రూ.లక్ష చెక్ అందిస్తున్న ప్రభుత్వ విప్‌శంకర్ పండా

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని పూజారివీధికి చెందిన కలివరపు రాజేశ్వరి కుమారుడు ప్రవీణ్‌కుమార్ ఇటీవల మరణించడంతో వైఎస్సార్ బీమా కింద మంజూరైన రూ.లక్ష చెక్‌ను ప్రభుత్వ విప్/వార్డు కౌన్సిలర్ శంకర్‌పండా శుక్రవారం అందించారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ పట్నాల వైకుంఠరావు, ఎమినిటీ సెక్రటరీ మనీషా పండా పాల్గొన్నారు. 19వవార్డు సూదికొండలో ఇటీవల కందా సంతోషం మృతి చెందడంతో వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి బడగల బళ్లయ్యానాయుడు, పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, నాయకులు బగాది సింహాచలం, సీపాన శ్రీరాములు, మార్పు చిన్న, వెల్ఫేర్ సెక్రటరీ విష్ణూష, వలంటీర్ దుర్యోధన పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత వివేకానంద

నేటి తరం యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వివేకానంద జయంతి సందర్భంగా ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో విద్యాసంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. వివేకానంద గొప్పతనాన్ని వివరిస్తూ ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



టెక్కలిలో సామాజిక, ఆధ్యాత్మిక సంఘాల ప్రతినిధులు, విద్యార్థుల ర్యాలీ



మందస: వీరగున్నమ్మపురం జెడ్పీ హెచ్‌ఎస్‌లో వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీడీఓ తిరుమలరావు



టెక్కలి: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు



టెక్కలి: పాలకేంద్రం సమీపంలో వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ప్రతినిధులు



ఇచ్ఛాపురం రూరల్: కీర్తిపురంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బొజ్జిలి దేవరాజు



కవిటి: బెజ్జిపుట్టుగలో వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంఈఓ ధనంజయమజ్జి



సోంపేట: జింకిభద్రలో వివేకనంద జయంతి ఉత్సవాల్లో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్



ఇచ్ఛాపురం: వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న హిందూ ధార్మిక సేవాసమితి అధ్యక్షుడు బాలబ్రహ్మానందసరస్వతి



కంచిలి: కుత్తుం గ్రామంలో వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపసర్పంచ్ సంగారు త్రినాథ్

వచ్చే ఎన్నికల్లో టీడీపీ గల్లంతే

కోటబొమ్మాళి/నందిగాం/టెక్కలి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ సునామీ సృష్టించనుందని, అందులో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయమని శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళిలో కొత్తమ్మతల్లిని వీరు దర్శించుకున్నారు. ఈఓ వి.రాధాకృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం ఎంపీ, టెక్కలి అసెంబ్లీతో సహా అన్ని ఎమ్మెల్యే స్థానాలను వైఎస్సార్ సీపీ గెలుపొంది ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. సీఎం నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమమసుందరరాజు, వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, మండల కోఆప్షన్ మెంబర్ రంజాన్ రాజుబాయ్, ఎంపీటీసీలు కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, బొడ్డు అప్పన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, సర్పంచ్‌లు బోనెల ఎల్లయ్య, నేతింటి అప్పలస్వామి, సుంకరి జనార్దన, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: కొత్తమ్మతల్లి సన్నిధిలో పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్



నందిగాం: పేరాడ తిలక్‌ను అభినందిస్తున్న నాయకులు

నందిగాం: వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ సమన్వయకర్తగా పేరాడ తిలక్‌ను నియమించడం పట్ల ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, అంబోడి విష్ణు, తమిరె రాజు, కణతి నారాయణమూర్తి, అక్కురాడ లోకనాథం, చిన్ని జోగారావు, కణితి రామచంద్రుడు, మాదిన గోపాలకృష్ణ, పల్ల అప్పారావు అభినందనలు తెలియజేశారు.



ఇచ్ఛాపురం రూరల్: ఉప్పాడ నారాయణమ్మను అభినందిస్తున్న ఎంపీపీ పుష్ప, రెడ్డిక సంఘ నాయకులు

నారాయణమ్మకు అభినందనలు..

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మను జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్‌గా నియమించడం పట్ల రెడ్డిక సంఘ నేతలు శుక్రవారం రాత్రి ఆమె నివాసం ఈదుపురంలో కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందించారు.

విద్యార్థులకు నవోదయ మోడల్ పరీక్ష

మందస: హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన 211 మంది విద్యార్థులకు శుక్రవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో నవోదయ మోడల్ పరీక్ష నిర్వహించారు. కె.సుజన్(గెడ్డవూరు), ఎస్.వినీల్ (బహడపల్లి), ఎ.జయదేవ్ (భేతాళపురం)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.లిఖిత, హాసిని, రేవంత్, ఆరోహి, మనోజ్, తపస్విని, కీర్తనలకు ప్రోత్సాహక బహుమతులు దక్కాయి. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తం, హెచ్‌ఎం మార్పు చక్రధరరావు, రిటైర్డ్ హెచ్‌ఎం వై.సోమేశ్వరరావు, యూటీఎఫ్ నాయకులు గున్న రమేష్,గుంట కోదండరావు, కె.రమేష్, దాసరి ఈశ్వరరావు, జగదీష్‌బడిత్య, కె.మాధవరావు, కె.గోపి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



కంచిలి: మోడల్ టెస్ట్ పేపర్లు ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు

కంచిలి: మండల కేంద్రం కంచిలి ప్రాథమిక పాఠశాలలో మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నవోదయ మోడల్ టెస్ట్‌కు నియోజకవర్గవ్యాప్తంగా 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. కంబాల మహిత్‌రెడ్డి, నర్తు రామ్‌రస్వీర్, అఖిల్‌కుమార్ పట్నాయక్ తొలి మూడు స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మురళీనాయిక్, ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, కోశాధికారి త్రినాథ్, పురుషోత్తం రెడ్డి, జె. భగవతిరావు, అమిత్‌గౌడ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు

సోంపేట: రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కర్రి కామేశ్వరరావు అన్నారు. సోంపేట తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు సమావేశంలో తహసీల్దార్ సత్యనారాయణ, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, సీఎస్‌డీటీ పూడి కూర్మారావు, జలవనరుల శాఖ ఏఈ సూర్యప్రకాష్, ఉద్యాన శాఖాధికారి మాధవిలత, వ్యవసాయ సలహామండలి ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ దాస్

బోరుబావికి శంకుస్థాపన..

సోంపేట మేజర్ పంచాయతీ పొందర వీధిలో బోరుబావి ఏర్పాటుకు ఎంపీపీ భూమి పూజ నిర్వహించారు. ఎంపీటీసీ పొడుగు కామేష్, ఉపసర్పంచ్ తులసి, పార్టీ నాయకులు లోకనాథం, లక్ష్మీనారాయణ, టెంకరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాపై అవగాహన

మందస: వైఎస్సార్ ఆసరా పథకంతో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని, త్వరలోనే నాలుగో విడత అందించనున్నారని కుంటికోట సర్పంచ్ దుంపల వైకుంఠరావు, సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. కుంటికోట పంచాయతీలో వైఎస్సార్ ఆసరా పథకం నిధులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వీఓఏ గుంట చలపతిరావు, వీఓ అధ్యక్షులు చంద్రకళ, ఆసరా లబ్ధిదారులు పాల్గొన్నారు.



కుంటికోటలో ర్యాలీ

గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పేరాడ తిలక్

నందిగాం: గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. శుక్రవారం నందిగాం మండలంలోని గిరిజన గ్రామమైన రధజనబొడ్డపాడు పంచాయతీలో 500 మంది గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక నాయకుడు బొడ్డపాటి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జయరాం, కింతల ధర్మారావు, మాదిన గోపాలకృష్ణ, చిన్ని జోగారావు, అంబోడి విష్ణు, బార్నాన బాలకృష్ణ, తమిరె రాజు, తమిరె దేవేంద్ర, కణితి నారాయణమూర్తి, బొమ్మాళి గున్నయ్య, బొంగి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

యువ ఉద్యోగులకు సన్మానం



యువతను సత్కరిస్తున్న నిర్వాహకులు

కవిటి: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించడం వర్ధమాన తరానికి స్ఫూర్తిదాయకమని సోంపేట సామాజిక ఆస్పత్రి రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇ.లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం దూగానపుట్టుగ జ్ఞానోదయ కేంద్ర గ్రంథాలయంలో ఇటీవల ఉద్యోగాలు పొందిన పలువురు యువతీ యువకులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. రోటరీ క్లబ్ సభ్యుడు నాగేంద్ర తనవంతుగా గ్రంథాలయానికి కంప్యూటర్ ప్రింటర్‌ను వితరణగా అందించారు. కార్యక్రమంలో డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు స్పందన



సోంపేట: శిబిరానికి వచ్చిన గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మనదాస్



వజ్రపుకొత్తూరు: రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

వజ్రపుకొత్తూరు: మండలంలోని కొత్తపేటలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత శిబిరాన్ని ఎంపీడీఓ సీహెచ్.ఈశ్వరమ్మ, సర్పంచ్ అంబటి శ్రీను ప్రారంభించారు. స్పెషలిస్ట్ వైద్యులు కె.శ్రీనాథ్, గోవిందపురం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియాంక, కీర్తి, అఖిల 342 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొమరల్తాడ సర్పంచ్ చింత రాజు, ఎంపీటీసీ సభ్యుడు గుంటు మాకయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

● సోంపేట: బారువ మేజర్ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ ప్రారంభించారు. సర్పంచ్ యర్ర రజనీ, ఈఓ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● ఉత్కంఠంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



ఇచ్ఛాపురం: క్రికెట్ పోటీల్లో బ్యాటింగ్ చేస్తున్న క్రీడాకారుడు



సోంపేట: బారువలో క్రికెటర్లను అభినందిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. శుక్రవారం జరిగిన క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలు రసవత్తరంగా జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షించారు. – సాక్షి నెట్‌వర్క్



కవిటి: క్రికెట్ విజేత కవిటి-1 సచివాలయ జట్టుతో ఎంపీడీఓ సూర్యనారాయణ



కోటబొమ్మాళి: క్రికెట్‌మ్యాచ్‌లో విజేతగా నిలిచిన పెద్దబమ్మిడి క్రీడాకారులు



వజ్రపుకొత్తూరు: విజేతగా నిలిచిన కొండూరు కబడ్డీ జట్టుతో పీడీ లోకేశ్వరరావు



ఇచ్ఛాపురం రూరల్: విజేతగా నిలిచిన ధర్మపురం వాలీబాల్ జట్టుతో ప్రజాప్రతినిధులు